ఉమ్మడి వరంగల్
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
గురువారం 24 నవంబర్ 2022





## పల్లె దవాఖాన వైద్యులు ఉన్నతంగా సేవలను అందించాలి

### జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ అదిత్య

**ములుగు సూర్య ప్రతినిధి నవంబర్ 23(మేజర్ న్యూస్) :** జిల్లాలో పల్లె దవాఖాన వైద్యులు సేవలు ఉన్నతంగా అందించాలని జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ అదిత్య అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ బిఏఎంఎస్, ఎంఎల్ హెచ్ పి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ లకు బ్రిడ్జ్ కోర్స్ 2లో

## కేసీఆర్ పాలనలో..
# సింగరేణి నిర్వీర్యం

- సీఎస్ఆర్ నిధులు కార్మికుల సంక్షేమానికి వినియోగించడం లేదు
- భూపాలపల్లి మెడికల్ కళాశాల ఏమైంది
- కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మించారు

ఎమ్మెల్యే గండ్ర కాంప్లెక్స్ సొంత ఎస్టేట్ లా

భూపాలపల్లిలో కబ్జాల పాలన ప్రజా ప్రస్థానం పాదయాత్రలో

వైయస్సార్ తెలంగాణ అధ్యక్షురాలు షర్మిల



2లో

## పంచాయతీ రాజ్ శాఖ పునర్వవస్థీకరణ
# పనులు వేగవంతం చేయండి



కొత్తగా ఏర్పడిన ప్రాంతాల్లో కొత్త రోడ్లు, సిబ్బంది నియమకాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

రోడ్ల మరమ్మత్తులు, నిర్వహణపై డిసెంబర్ 10లోపు టెండర్ల ప్రతిపాదనలు పూర్తి పూర్తి చేయాలి

వరదనీటితో దెబ్బతిన్న రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలి

అటవీ భూముల సమస్యపై దృష్టి పెట్టాలి

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

2లో

# కాంగ్రెస్ పోరుబాట

రైతు సమస్యలపై ఆందోళనలకు పిలుపు

నేడు తహశీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసనలు

30న నియోజకవర్గ కేంద్రాల్లో

5న కలెక్టరేట్ వద్ద ధర్నా

**హనుమకొండ సూర్య జిల్లా ప్రతినిధి, నవంబర్ 23, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రైతులు పలు సమస్యలతో సతమతమవుతున్నారని భావిస్తున్న కాంగ్రెస్ వాటి పరి ష్కారం కోసం ఆందోళనలకు సిద్దమైంది. ప్రధానంగా ధరణితో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆ వ్యవ స్థను రద్దు చేయాలని, పోడు భూముల సమస్యను తక్షణ మే పరిష్కరించాలని, రైతు రుణాలన్నింటిని వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు



2లో..

## ప్రతిభకు వైకల్యం అడ్డుకాకూడదు

### ములుగు కలెక్టర్ కృష్ణ ఆదిత్య

11లో..

# కోతుల బెడద నివారణకు చర్యలు

## బల్దియా మేయర్ గుండు సుధారాణి

2లో

## - క్షేత్ర స్థాయిలో బందించిన కోతుల పరిశీలన

**వరంగల్ ప్రతినిది నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య)**కోతుల బెడద నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు బల్దియా మేయర్ గుండు సుధారాణి తెలిపారు.కోతులను బంధించడానికి ఇటీవల టెండరు ఖరారు చేయడం జరిగిందని,నగర వ్యాప్తం గా వివిధ డివిజన్ లలో కోతులను బందించి ఏటూరు నాగారం అటవి ప్రాంతం నకు తరలించడానికి సిద్దం గా ఉంచిన



## మానవ హక్కులను పరి రక్షిస్తూ విధులు నిర్వహించాలి

మానవ హక్కులను పరి రక్షించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది

వరంగల్ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి

2లో



# కేసీఆర్ పాలనలో.. సింగరేణి నిర్వీర్యం

**- సీఎస్ఆర్ నిధులు కార్మికుల సంక్షేమానికి వినియోగించడం లేదు**
**- భూపాలపల్లి మెడికల్ కళాశాల ఏమైంది**
**- కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మించారు**
**ఎమ్మెల్యే గండ్ర కాంప్లెక్స్**
**సొంత ఎస్టేట్ లా భూపాలపల్లిలో కబ్జాల పాలన ప్రజా ప్రస్థానం పాదయాత్రలో వైయస్సార్ తెలంగాణ అధ్యక్షురాలు షర్మిల**

**భూపాలపల్లి, సూర్య ప్రతినిధి నవంబర్ 23 మేజర్ న్యూస్:** టిఆర్ఎస్ ఎనిమిదేళ్ల పాలనలో సింగరేణి సంస్థను నిర్వీర్యం చేశారని వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల విమర్శించారు. ప్రజా ప్రస్థానం పాదయాత్రలో భాగంగా బుధవారం వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ కేసీఆర్ అంటే కల్వకుంట్ల కమీషన్ రావు' అని వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు.
కాళేశ్వరం పేరు చెప్పి 70 వేల కోట్లు కమీషన్ దండుకున్నారని దేవాదుల కమిషన్ ప్రాజెక్ట్ కాదని నాణ్యత తో నిర్మించిన ప్రాజెక్టు అన్నారు కాలేశ్వరం కమిషన్లతో నిర్మించడం వల్లే మూడు ఎళ్ళకే మునిగిపోయిందన్నారు. భూపాలపల్లి నియోజక వర్గం కాదని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కాంప్లెక్స్ అన్నారు. సొంత ఎస్టేట్ లా చేసి కబ్జాల పాలనలి కొనసాగిస్తున్నారని షర్మిల విమర్శించారు. అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శనిలా భూపాలపల్లి పరిస్థితి ఉందన్నారు. సహజ వనరులు ఉన్నా.ఒక్క పరిశ్రమ కూడా లేకపోయిందన్నారు. పోడు భూముల సమస్యల పై కుర్చీ వేసుకొని పట్టాలు ఇస్తా అని కేసీఅర్ పచ్చి అబద్ధాలు చెప్పాడని ఇప్పటి వరకు కుర్చీ దొరకలేదా అన్నారు.





ఈ భూపాలపల్లి సింగరేణి ప్రాంతం ఓపెన్ కాస్ట్ తో బొందల గడ్డ చేశారని అన్నారు. ఓపెన్ కాస్ట్ బావులను కుర్చీ వేసుకొని బంద్ చేస్తా అన్న ముఖ్యమంత్రి కేసీఅర్ సీఎం అయ్యాక ఇక్కడ ఓపెన్ కాస్ట్ బావులు పెరిగాయని అండర్ గ్రౌండ్ బావులను మూసి వేసి ఓపెన్ కాస్ట్ చేస్తున్నారని సింగరేణి నీ సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో ఎన్నికలు కూడా లేకుండా చేశారని, సింగరేణిలో వైయస్సార్ ఉన్నప్పుడు లక్షా 16 వేల మంది ఉద్యోగులు ఉండే వాళ్ళనిఇప్పుడు 45 వేల మందికి కుదించారని కాంట్రాక్ట్ ఉద్యోగాలను పర్మినెంట్ ఎందుకు చేయలేదని ఆమె ప్రశ్నించారు.
సింగరేణి సిఎస్ఆర్ నిధులు కార్మికుల సంక్షేమం కోసం ఎందుకు ఖర్చు పెట్టడం లేదని ఆమె అన్నారు. సిఎస్ఆర్ నిధులు సిద్దిపేట,గజ్వేల్ కి తరలిస్తున్నారని ఈ సందర్భంగా షర్మిల అన్నారు. భూపాలపల్లి మెడికల్ కళాశాల ఏమైందని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ లో మళ్ళీ వైఎస్సార్ పాలన రావాలని షర్మిల ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పోరుబాట

షెడ్యూల్ రూపొందించింది. ఇందులో భాగంగా గురువారం (నేడు) తహాశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేయనున్నారు. 30 న ధరణి బాధితులతో కలిసి నియోజకవర్గ కేంద్రాల్లో, వచ్చే నెల 5 న కలెక్టరేట్ వద్ద ధర్నాలు చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం పిలుపు నిచ్చింది. కార్యక్రమాలను విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సిద్ధమవుతున్నారు.
ఏడాది అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల జనం మధ్య తిరుగుతున్నారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల నేతలు ఎక్కువ సమయం ప్రజలను కలవడానికి కేటాయిస్తున్నారు. ఏదో ఒక కార్యక్రమం ద్వారా ప్రజలకు దగ్గరకి వెళ్లుతున్నారు. టికెట్లు ఆశిస్తున్న వారి తీరుతో కాంగ్రెస్ నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో పోటీకి సిద్ధమైన ఉమ్మడి జిల్లాలో కొంత మంది అభ్యర్థులు, నేతలు కార్యక్రమాల్లో అంటిఅంటనట్లుగా వ్యవహరించడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిష్టానం దృషి సారించకపోవడంతో వారు కార్యకర్తలను పట్టించుకోవడం లేదనే వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ నేతలే పేర్కొంటున్నారు.

## భారత్ జోడో యాత్రతో ఉత్సహం....

ఏఐసిసి నేత రాహుల్గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణ రాష్ట్రంలో సక్సెస్ కావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. రాష్ట్రంలో రాహుల్ పాదయాత్ర కొనసాగినప్పటికి ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి పాదయాత్రకు , బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లి యాత్రలో పాల్గొన్నారు. రాహుల్ పాదయాత్ర పార్టీ నేతల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఇదే సమయంలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులను సిద్దం చేసేందుకు రాష్ట్ర నాయకత్వం రంగంలోకి దిగుతోంది. ఇందులో భాగంగా వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పై దృష్టి సారించింది. తొలుత రైతుల సమస్యలపై వివిధ దశల్లో ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించింది.

# పంచాయతీ రాజ్ శాఖ పునర్వవస్థీకరణ పనులు వేగవంతం చేయండి

**హనుమకొండ సూర్య జిల్లా ప్రతినిధి ,నవంబర్ 23 ,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని పంచాయతీ రాజ్ రోడ్లను అందంగా, అద్దంలా ఉంచాలన్న సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ శాఖ పునర్వవస్థీకరణ పనులు వేగవంతం చేయాలని, అధికారాలను, బాధ్యతలను వికేంద్రీకరంచి, అవసరమైన పోస్టులు భర్తీ చేసేందుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని లితెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి , గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఉన్నతాధికారులను ఆదేశించారు. బుధవారం పంచాయతీరాజ్ కార్యదర్శి రఘు నందన్ రావు, ఇంజనీర్ ఇన్ ఛీఫ్ సంజీవరావు, ఇతర అధికారులతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మండలాలు, గ్రామ పంచాయతీలలో కొత్త సర్కిళ్లు, డివిజన్ల వారిగా వేయాల్సిన కొత్త రోడ్లను, అవసరమైన సిబ్బంది కోసం కొత్త పోస్టుల భర్తీకి సంబంధించి 24వ తేదీ సాయంత్రంలోగా నివేదిక ఇవ్వాలన్నారు.
ఈ నెల 19వ తేదీన జరిగిన పంచాయతీ రాజ్ ఇంజనీర్స్ వర్క్ షాప్ లో చర్చించిన ప్రకారం రోడ్ల తక్షణ మరమ్మత్తులు, నిర్వహణ ప్రతిపాదనలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలు, నియోజక వర్గాల వారిగా అత్యవసరమైన పనుల జాబితా రూపొందించాలన్నారు. డిసెంబర్ 10వ తేదీ నాటికి రోడ్ల మరమ్మత్తుల టెండర్లు పిలిచేందుకు సిద్ధం చేయాలన్నారు. పనులకు సంబంధించి ఈ నెల 30వ తేదీలోపు మంజూరు తీసుకుని డిసెంబర్ 15 నాటికి పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రోడ్ల నిర్మాణంలో అటవీ భూముల సమస్యను గుర్తించి తగిన ప్రతి పాదన లు రూపొందించాలని పేర్కొన్నారు. నాణ్యతలో రాజీ పడకుండా ఆధునిక విధానాల ద్వారా పనులు చేయాలన్నారు.



రోడ్లపై ప్రయాణించే ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు వెంటనే రోడ్ల మరమ్మత్తులు, నిర్వహణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 67 వేల కిలో మీటర్ల రోడ్లు ఉన్నాయని, వీటిని అద్దంలా ఉంచాలన్నారు. ఇందుకోసం పని వికేంద్రీకరణ చేసి పైనుంచి కింది స్థాయి వరకు గల ఇంజనీర్లకు బాధ్యతలు, అధికారాలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. శాఖ పునర్వవస్థీకరణ కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ అవసరం అయితే మరో వంద కోట్ల రూపాయలు అదనంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో సంబంధించిన శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖాన వైద్యులు

## ఉన్నతంగా సేవలను అందించాలి



కమ్యూనిటీ హెల్త్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా పల్లె దవఖాన వైద్యు లకు బిఏఎంఎస్ వైద్యులను నియామకాలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో 22 మంది పల్లె దవఖాన వైద్యులను నియమించడం జరిగిందని అన్నారు. నూతనంగా ఎంపికైన వైద్యులను ఉద్దేశించి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, అంకిత భావంతో పనిచేయాలని, ప్రజల చేత మన్ననలు పొందాలని అన్నారు. ములుగు వెలుగు అటెండెన్స్ యాప్ లో ప్రతిరోజు హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ యొక్క బ్రిడ్జి కోర్స్ లో వైద్యులు అన్ని అంశాలపై తర్ఫీదు పొందాలని, వారికి ఏమైనా సందేహాలు ఉంటే ఫ్యాకల్టీ ద్వారా నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ బ్రిడ్జి కోర్స్ ఫ్యాకల్టీ డాక్టర్ రఘు ప్రత్యేక వైద్య నిపుణులు గైనకాలజీ, డాక్టర్ బివి వంశీకృష్ణ పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు, డాక్టర్ సుజిత్ కుమార్ దంత వైద్య నిపుణులు, డాక్టర్ సునీత జనరల్ ఫిజీషియన్ వీరంతా నూతనంగా నియ మితులైన పల్లె దావకాన వైద్యులకు అన్ని అంశాలపై థియరీ అంశా లపైనే కాకుండా ప్రాక్టికల్ అంశాలపై కూడా చక్కగా తర్ఫీదు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్యతో పాటు హాస్పిటల్ సూపరిండెండెంట్ డాక్టర్ జగదీష్ సమన్వ యంగా శిక్షణ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, శిక్షణకు అంతరాయాలు లేకుండా సజావుగా జరిగేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విపిన్ ని అంశాల వారీగా శిక్షణ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ శిక్షణ తీసుకుంటున్న వైద్యులకు తోడ్పాటు అందించాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ శిక్షణకు సంబంధించి ఏదేని సందేహాలు ఉన్నట్లయితే స్వయంగా తెలియ జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డెమో తిరుపతయ్య, సలిత, హెచ్ఈ సంపత్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ శిక్షణర్థులందరూ పాల్గొన్నారు.

# కోతుల బెడద నివారణకు చర్యలు

వానరాలను మేయర్ ప్రధాన కార్యాలయ అవారణలో గల ప్లానిటోరియం ప్రాంతంలో బుధవారం పరిశీలించారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వివిధ డివిజన్ లలో స్థానిక కార్పొరేటర్ ల విన్నపం మేరకు ఇప్పటి వరకు 792 కోతులను బంధించడం జరిగిందని,ఇందులో నుండి ఇటీవల 520 కోతులను ఏటూరు నాగారం అటవి శాఖ రేంజ్ ఆఫీసర్ సమక్షం లో అడవి లోకి వదలడం జరిగిందని,మరో 272 కోతులు బల్దియా నుండి తరలింపుకు సిద్దం గా ఉన్నాయని రెండు రోజుల్లో వాటి తరలింపు ప్రక్రియ పూర్తి చేస్తూ,సమాంతరంగా కోతులను బందించే కార్యక్రమం కొనసాగుతుందని మేయర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో సి.ఎం.హెచ్. ఓ.డా. జ్ఞానేశ్వర్,ఎం.హెచ్.ఓ.డా.రాజేష్,శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ గోల్కొండ శ్రీను తో పాటు శివయ్య,భాషా, నాగరాజు,హరి కృష్ణ,వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కులను పరిరక్షిస్తూ విధులు నిర్వహించాలి



**హనుమకొండ సూర్య జిల్లా ప్రతినిధి, నవంబర్ 23, మేజర్ న్యూస్ :** పోలీసులు శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు మానవ హక్కులను పరి రక్షిస్తూ విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి అన్నారు. బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో మానవ హక్కుల పరి రక్షణ అనే అంశంపై చర్చ పోటీలు పోలీస్ అధికారులకు నిర్వహించారు. పోటీల్లో కమిషనరేట్ కు చెందిన పద మూడు పోలీస్ డివిజన్ల జట్లుగా పోటీలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపి డాక్టర్ తరుణ్ జోషి మాట్లాడుతూ మానవ హక్కులను పరి రక్షించాల్సిన బాధ్యత కూడా పోలీసుల పై ఉందని చెప్పారు. ముఖ్యంగా మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడకుండా పోలీసు అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చర్చ పోటీల్లో సెంట్రల్ జోన్ డిసిపి అశోక్ కుమార్, అదనపు డిసిపి వైభవ్ గైక్వాడ్, సిసిఆర్బి ఏసిపి ప్రతాప్ కుమార్ లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి నాగుర్ల పరామర్శ



**నడి కూడ నవంబర్ 23 సూర్య న్యూస్ :** మండలం చౌటుపర్తి గ్రామానికి చెందిన స్వాతంత్ర సమర యోధురాలు కొత్త మల్ల మ్మ ప్రథమ వర్ధంతికి తెలం గాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంక టేశ్వర్లు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ తనను నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉంటా నని, స్వాతంత్ర్య ఉద్యమంలో విరోచి తంగా పోరాడిన మల్లమ్మ సేవలను కొనియాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగా ణలో సైతం సబ్బండ వర్గాల కోసం అహర్నిశలు కష్టపడు తున్నటువంటి కేసీఆర్ నేతృత్వంలో పని చేయడం ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం 10 కాలాల పాటు సుభి క్షంగా ఉండాలంటే మరో 20 ఏళ్లు కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై టీఆర్ఎస్ నేతలు మాట్లాడడం హాస్యాస్పదం

### మాజీ మంత్రి కొండా సురేఖ పై తప్పుడు కూతలు మానుకోవాలి

### పర్సంటేజీల కోసం పని చేస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

### పరకాల కాంగ్రెస్ సమన్వయ కమిటీ కన్వీనర్ దుబాసి వెంకటస్వామి

**పరకాల, నవంబర్ 23, సూర్య న్యూస్ :** మాజీ మంత్రి కొండా సురేఖ పై తప్పుడు కూతలు మానుకోవాలని పరకాల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ కన్వీనర్ దుబాసి వెంకటస్వామి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పరకాలలో జరగిన ప్రజాప్రస్థానం పాదయాత్ర సభలో వైఎస్ షర్మిల పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పై చేసి వ్యాఖ్యలు ఎదుర్కొలేని పరకాల టీఆర్ఎస్ నాయకులు చేతకాని దద్దమ్మలన్నారు. ప్రజాభిమానం ఉన్నటువంటి నేత మాజీ మంత్రి కొండా సురేఖ అన్నారు. అసలు రాజకీయ రంగంలో అడుగుపెట్టని పరకాల మండల వైస్ ఎంపిపి మధుసూదన్ రెడ్డి కొండా సురేఖను విమర్శించే స్థాయి లేద న్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చెప్పు చేతుల్లో ఉండే వారు లీడ ర్ల అని ప్రశ్నిం చారు. మంత్రి పదవి ఉండగలి గితే పరకాల ఎంతో అభివృద్ధి జరిగే దన్నారు.



ఎమ్మెల్యే గెలిచిన చల్లా ధర్మారెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదని చెప్పారు. పరకాల టీఆర్ఎస్ నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడడం చాలా హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. చల్లా ధర్మారెడ్డి అక్రమ సంపాదన కోసం పర్సంటేజ్ ల కోసం పని చేస్తున్నారే తప్ప అభివృద్ధి పై ఎలాంటి సోయి లేదని తెలిపారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లుగా ఉందని పేర్కొన్నారు. ఆయనతో పాటు మాజీ ఎంపిపి ఒంటేరు రాంమూర్తి, కాంగ్రెస్ పార్టీ పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, దావు పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర

**శాయంపేట, నవంబర్ 23, ( సూర్య న్యూస్):** మండలంలోని పెద్ద కోడెపాక, మైలారం, పత్తిపాక, ప్రగతి సింగారం, నేరేడుపల్లి గ్రామాలలో ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని తేమ లేకుండా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినట్లయితే ఇలాంటి తరుగు లేకుండా ఖరీదు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం ఉదాసీనతతో ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని గ్రామ సమైక్య సంఘాల ద్వారా, ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసి వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని అన్నారు. రైతులు పండించే పంటలు దీర్ఘకాలికంగా కాకుండా స్వల్పకాలికంగా పండే పంటలను పండించాలని సూచించారు. అసైన్డ్ భూములకు సంబంధించిన పట్టాలను కూడా రెవెన్యూ సంస్థల ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు.

### టిఆర్ఎస్ నాయకులు పై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

టిఆర్ఎస్ నాయకుల పై కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఎమ్మెల్యేల ఇండ్లపై దాడులు చేయిస్తుందని ఆరోపించారు. టిఆర్ఎస్ నాయకుల ఒక్కొక్కరిపై ఐటీ, ఈడి దాడులు



చేయిస్తూ వారి ఉనికిని చాటుకోవాలని చూస్తుందని, ఇది



ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిలిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు, తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, టి ఎస్ ఎస్ చైర్మన్ కుసుమ శరత్, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, ఎంపీటీసీలు మంగమ్మ, విజయ్, సర్పంచులు అబ్బు ప్రకాష్ రెడ్డి, ప్రసాద్, పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం విజయవంతం చేయాలి



### తెలంగాణ అంబేడ్కర్ సంఘం

**భీమదేవరపల్లి నవంబర్ 24 ( సూర్య మేజర్ న్యూస్) :** భారత రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26వ తారీఖు నాడు, కార్యక్రమాలను పూర్తిస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అంబేద్కర్ వాదులు మేధావులు విద్యార్థులు ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ బహుజన మేధావులు అంతా భారీ ఎత్తున కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర శాఖ పక్షాన పిలుపునివ్వడం జరుగుతుంది. బుధవారం అంబేద్కర్ సంఘం నాయకులు విలేకరులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ , ప్రపంచ దేశాలు గర్వించదగ్గ భారత రాజ్యాంగాన్ని నిర్మించి అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్రం, సౌభ్రాతత్వం, ఉండాలని చెప్పేసి అన్ని విధాలనేటువంటి సుసంపన్నమైనటువంటి రాజ్యాంగాన్ని నిర్మించడం జరిగిందన్నారు. అట్టి రాజ్యాంగం నవంబర్ 26వ తేదీ నాడు ఆవిష్కరణ దినోత్సవంగా పూర్తిస్థాయిలో విజయవంతంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అంబేద్కర్ ఆలోచన పరులు కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెప్పాల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి, జిల్లా కార్యదర్శి మాడుగుల సంపత్, కమ్రుద్దీన్ ఎల్కతుర్తి మండల కో ఆప్షన్ సభ్యులు, పాల్గొనడం జరిగింది.

## ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు

### పరకాల సత్యసాయి మందిర్లో శ్రీ సత్యసాయి బాబాకి పల్లెకి సేవ

### ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన లో పాల్గొన్న భక్తులు

**పరకాల, నవంబర్ 23, సూర్య న్యూస్:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు బుధవారం పరకాలలో ఘనంగా నిర్వహించారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల సత్యసాయి మందిర్లో బాబాకు ప్రత్యేక పూజలు



నిర్వహించారు. బాబా జన్మదిన వేడుకలు మందిర్లో అంగ రంగ వైభవంగా నిర్వహించారు.

### ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సాయి భక్తులు సత్యసాయి మందిర్లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉదయం 5గంటలకు ఓంకారం, సుప్రభాతం, నగర సంక్తీర నిర్వహించారు. అనంతరం శ్రీ సత్యసాయిబాబా వారి పాదుకాభిషేకం నిర్వ హించిన అనంతరం శ్రీ సత్యసాయి బాబా



వారి పతాక్కావిష్కరణ చేశారు. అనంతరం బాబాకు పల్లెకి సేవ నిర్వహించారు. సాయి మందిర్ నుండి శ్రీ భగవాన్ సత్య సాయి బాబా ఫోటో ను పల్లెకిలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోలాటలతో ప్రధాన రహదారి గుండా సాయి భక్తులు భజనలు పాడుతూ సాయికి పల్లెకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ఇంటి వద్దకు వచ్చిన శ్రీభగవాన్ సత్య సాయిబాబా పల్లెకికి భక్తులు నీళ్లు పోసి కొబ్బరికాయలు కొట్టి సాయికి మంగళహారతులు ఇచ్చారు. బాబా ప్రసాదం స్వీకరించారు. అనంతరం ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి శ్రీ సత్యసాయిబాబా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి ప్రసాదము భక్తులు అందచేశారు. అనంతరం శ్రీ సత్యసాయిని ఊయలలో ఉంచి ఊయల సేవా నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ లింగన్న సాయిరాం, కృష్ణమూర్తి సాయిరాం, మాజీ జడ్పిటీసీ వెన్నంపల్లి పాపయ్య, నూక సుధాకర్, కె. రత్నయ్య, రుద్రోజు వినయ్ సాయిరాం, మధుకర్ సాయిరాం, పురుషోత్తం సాయిరాం, సమయ్య సాయిరాం, విరుపాక్షం, రఘు సాయిరాం, చిన్నాల వినీల సాయిరాం, బచ్చు సుజాత సాయిరాం తో పాటు 200 మంది సాయి భక్తులు పాల్గొన్నారు.






సూర్య
www.suryaa.com
5
గురువారం24 నవంబర్ 2022


# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సీతక్క

**గోవిందరావుపేట, నవంబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య) :** గోవిందరావుపేట మండల కేంద్రంలో పస్రా గ్రామానికి చెందిన జి.గాయత్రి, చల్వాయి గ్రామనికి చెందిన సారగాని రాములకు అనారోగ్యం వలన మెడికల్ బిల్లుల నిమిత్తం 18,000/-, 24,000/- రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఏఐసీసీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి మరియు ములుగు ఎమ్మెల్యే డాక్టర్ దనసరి సీతక్క బాధితులకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కుర్సం కన్నయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్,



ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సారయ్య, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, మండల ఉపాధ్యక్షులు తేళ్ల హరిప్రసాద్, ఎంపీటీసీలు గోపిదాసు ఏడుకొండలు, గుండెబోయిన నాగలక్ష్మి- అనిల్ యాదవ్, చాపల ఉమాదేవి- నరేందర్ రెడ్డి, వేల్పుగొండ ప్రకాష్, మేకల సుదర్శన్, దేపాక కృష్ణ, సింగపురం కృష్ణ, గుండె శరత్, తండా కృష్ణ, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, గణపాక సుధాకర్, జక్కి ప్రభాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు

# బడుగు, బలహీన వర్గాలకు శివాజీ ఎనలేని సేవలు

## -ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క



**గోవిందరావుపేట నవంబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య) :** మండలంలోని బడుగు బలహీన వర్గాల కోసం వీరపనేని శివాజీ ఎనలేని కృషి చేశారని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో వీరపనేని శివాజీ విగ్రహానికి ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క పూల మాల వేసి నివాళులు అర్పించారు. అలాగే శివాజీ జ్ఞాపకార్ధం గ్రామ పంచాయితీ కమిటీ హాల్ నిర్మించగా అట్టి కమిటీ హాలుని సందర్శించారు. ఈ కార్యక్రమంలో సీతక్క మాట్లాడుతూ తెలగుదేశ పార్టీ ఆవిర్భవించిన తరువాత మొట్ట మొదటి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వీరపనేని శివాజీ అని, వారు తెలుగు జాతి అభ్యున్నతి కోసం పాటు పడుతున్న స్వర్గీయ నందమూరి తారక రామారావుకి అత్యంత ఆప్తుడిగా ఉండి, గోవిందరావుపేట గ్రామాన్ని మండలంగా తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర పోషించి, ఆ కాలంలోనే బడుగు, బలహీన వర్గాల కోసం నాలుగు వందల ఇండ్లను కట్టించిన ఘనత వీరపనేని శివాజీ దే అని అన్నారు. వారి సేవలు చిరస్మరణీయం, వారి ఆలోచనలు అద్వితీయం, వారి కృషి వర్ణనాతీతం అని, వారి కృషిని కొనియాడుతూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కుర్సం కన్నయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, మండల ఉపాధ్యక్షులు తేళ్ల హరిప్రసాద్, ఎంపీటీసీలు గోపిదాసు ఏడుకొండలు, గుండెబోయిన నాగలక్ష్మి- అనిల్ యాదవ్, చాపల ఉమాదేవి- నరేందర్ రెడ్డి, పాలడుగు వెంకటకృష్ణ, మేకల సుదర్శన్, నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ సభను ఏకగ్రీవంగా రద్దు చేసిన ఆదివాసీలు

## పీసా గ్రామ సభ పెట్టాలని డిమాండ్ చేసిన ఆదివాసీలు

## అటవీ హక్కుల చట్టాన్ని అనుసరించాలి - సర్పంచి నర్సింహ మూర్తి

## మాయమాటలు చెప్పి మభ్య పెడుతున్న ప్రభుత్వం

**వెంకటాపురం నూగూరు నవంబర్ 23 సూర్య మెజర్ న్యూస్ :** ఏజెన్సీలో సాధారణ గ్రామ సభలకు ఎటువంటి తావు లేదని సర్పంచి నర్సింహ మూర్తి అధికారులకు తెలియజేశారు. ఆదివాసీల అభీష్టం మేరకు పీసా గ్రామసభ ద్వారా మాత్రమే లబ్ధి దారుల ఎంపిక ప్రక్రియ జరగాలని సర్పంచి కొ ర్స నర్సింహ మూర్తి అధికారులను కోరడం జరిగింది. పోడు గ్రామసభ సర్పంచి నర్సింహ మూర్తి అధ్యక్షతన బుధ వారం జరిగింది. తాషిల్దార్ అంటి నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకే తాము పని చేయాల్సి ఉంటుందని తెలియజేయటం జరిగింది. అధికారులు తమకు అనుకూలంగా నివేదికలు తయారు చేసుకొని ఆదివాసీల హక్కును అడ్డుకోవడం ఏమిటని సర్పంచి నర్సింహ మూర్తి ప్రశ్నించారు. చట్టంలో 14 రకాల ఆధారాలలో ఒకటి కంటే ఎక్కువ చూపించాలని ఉందని అన్నారు. సాంకేతిక పరమైన అంశాలను జోడించి ఆదివాసీల అటవీ హక్కులను అడ్డుకోరాదు అని సెక్షన్ 12(10) చెప్తోంది అన్నారు. 2010 తర్వాత ఛాయా చిత్రాలకు సంబందించిన సాఫ్ట్ వేర్ వచ్చిందన్నారు. 2005 కంటే ముం దు, 2005 తర్వాత నుండి 2010 వరకు సాగులో ఉన్న వారిని ఎలా గుర్తిస్తారు అని ప్రశ్నించడం జరిగింది. ఛాయా చిత్రాలు అన్ని పారదర్శకంగా లేవని వాటి పైన నమ్మకం లేదని ప్రజలు అన్నారు. పీసా గ్రామ సభ పెట్టి 1/3 మెజారిటీ తో సాగు దారుల దరఖాస్తు ల పైన బహిరంగంగా చర్చించి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హక్కు



పత్రాలు ఇవ్వడం లో మోకాలు అడ్డుతోంది అని సర్పంచ్ అన్నారు. పీసా చట్టం ప్రకారం లబ్ధి దారుల ను గుర్తించాలని ప్రజలు అంతా ఏకగ్రీవంగా గ్రామసభ ను రద్దు చేయమని ప్రజలు కోరడం తో సర్పంచి నర్సింహ మూర్తి గ్రామసభ ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీఓ అడ్డురి బాబు, ఎఫ్ ఆర్వో చంద్రమౌళి, కార్యదర్శి మౌనిక, ఎఫ్.బి. ఓ ప్రణవి, ఏ ఎన్. ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు, అడ్వకేట్ సమ్మయ్య, చిరంజీవి, సర్వేశ్, హన్మంతు, పోడు రైతులు పాల్గొన్నారు.



# షర్మిలమ్మ పాదయాత్రను విజయవంతం చేయాలి



## వైఎస్సార్ టిపి మండల అధ్యక్షుడు బాగే నరసింహులు

**తాడ్వాయి నవంబర్23మేజర్ న్యూస్ సూర్య:** ఈ నెల 25 నుండి ములుగు జిల్లాలో వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు షర్మిలమ్మ చేపట్టనున్న ప్రజా ప్రస్థాన యాత్రను విజయవంతం చేయాలని వైఎస్ఆర్ టిపి మండల అధ్యక్షుడు బాగే నరసింహులు, అన్నారు.బుధవారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులు, ఆదివాసులు, గిరిజనులు, మైనార్టీలు,మహిళలు,రైతులు, విద్యార్థులు,యువకులు, పాదయాత్రలో పాల్గొని సభ విజయ వంతం చేయ్యాలని మళ్లీ అధికారంలోకి తీసుకురావడం కోసం షర్మిలమ్మ పోరాటం చేస్తుందని అన్నారు. ములుగు జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు బాడిశ సువాస్ మాట్లాడుతూ పేదల కష్టాలు తెలుసుకోవడం కోసమే పాదయాత్ర చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదివాసీల విభాగం అధ్యక్షులు నాగేశ్, ఆది,శోభన్,బుడ్డయ్య సాబ్,ప్రశాంత్ పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి

## తెరాస మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి

**వెంకటాపూర్ (రామప్ప) నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య :** మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి మాట్లాడుతూ మండలంలోని 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి దీనికి మండలంలోని తెరాస గ్రామ కమిటీ అధ్యక్షులు యువజన అధ్యక్షులు ప్రజలను చైతన్యపరిచి ఓటు హక్కు కోసం విస్తృతంగా అవగాహన కలిగించాలని అని అన్నారు. తక్కువ ఓటు నమోదు చేసుకున్న పోలింగ్ బూతులో ప్రత్యేకంగా గ్రామ కమిటీ అధ్యక్షులు చూసుకోవాలని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తరువాత ఓటర్ ఐడి కార్డుతో ఆధార్ కార్డు అనుసంధానం సులభతరం అవుతుందని అన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు గ్రామ బి ఎల్ ఓ అధికారిని కలిసి ఓటు హక్కు లేని ప్రతి వ్యక్తికి ఓటు హక్కు కల్పించాలని తెలియజేశారు.

# రైతులను దగా చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

## నేడు మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నిరసన

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి



**తాడ్వాయి నవంబర్ 23మేజర్ న్యూస్ సూర్య:** రైతు సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా నేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో తారలి రావాలని మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు, అధ్యక్షులు నల్లేల కుమారస్వామి సూచనల మేరకు మండల కేంద్రము లో ధాన్యం కొనుగోలు,పోడు భూముల సమస్యలపై పెద్ద ఎత్తున పోరాడాలని ధరణి పోర్టల్,ఈ ఏడాది వానాకాలం మార్కెటింగ్ సీజన్లో ధాన్యం సేకరణ,క్షేత్రస్థాయిలో రైతుల ఇబ్బందులపై విస్తృతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వచ్చే నెల 5వ తేదీన కలెక్టరేట్ల ముందు నిరసనలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు,సింగిల్ విండో చైర్మన్ లు,సింగిల్ విండో డైరెక్టర్ లు , అనుబంధ సంఘాల నాయకులు,సీనియర్ నాయకులు,గ్రామ కమిటి అధ్యక్షులు,కార్యకర్తలు సీతక్క అభిమానులు,పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.

# కోటగుళ్ళకు వెండి గంగాళం, ఉద్ధరిని బహుకరణ

**గణపురం,నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:**కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు గణపురం ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి శంకరాచారి దంపతులు వెండి గంగాళాన్నీ, ఉద్ధరిని ని రూ. ఐదువేలతో బహుకరించారు. కార్తీక మాసం చివరి రోజు మంగళవారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు నరేష్ కుఅందజేశారు. గతంలో ఎంపీడీవో దంపతులు ఆలయానికి నక్షత్ర హారతిని కూడా బహుకరించారు. ప్రతిరోజు స్వామి వారి తీర్థ వితరణకు ఉపయోగించే వెండి గంగాళాన్నీ ఉద్ధరిని ని ఆలయానికి అందజేసిన ఎంపీడీవో దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



# సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

## కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

## నేరస్థులకు శిక్ష పడేవిధంగా పనిచేయాలి

## భూపాలపల్లి జిల్లా ఎస్పి జె.సురేందర్ రెడ్డి

**భూపాలపల్లి, సూర్యప్రతినిధి నవంబర్ 23 మేజర్ న్యూస్:** సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు కేసుల సమగ్ర దర్యాప్తుతో నేరస్తులకు శిక్ష పడే విధంగా జిల్లా పోలీసులు పనిచేయాలని భూపాలపల్లి ఎస్పి జె. సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డిఎస్పీ, సీఐ, ఎస్ ఐ లతో ఎస్పి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.





ముందుగా జిల్లాలోని అన్ని పోలీస్టేషన్లలో పెండింగులో ఉన్న కేసుల వివరాలను, యు ఐ కేసులను అడిగి తెలుసుకున్నారు. పెండింగులో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారానికి కృషి చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మహిళల పట్ల జరిగే నేరాలలో పకడ్బదీగా విచారణ చేసి నిందితుల పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసుల విచారణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టి భాదితులకు న్యాయం చేకూరేలా పని చేయాలని సూచించారు.

అలాగే ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేసుకొని పకడ్బదీగా విచారణ చేపట్టాలని ఎస్పి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా కొత్త కొత్త మోసాలకు పాల్పడుతూ అమాయకపు ప్రజల నగదును సునాయాసంగా దోచుకుంటున్నారనీ,

జిల్లా ప్రజలందరికీ సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ఎస్పి సురేందర్ రెడ్డి సూచించారు.

ఎవరైనా సైబర్ నేరం బారినపడి నగదును కోల్పోతే, వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు వెంటనే ఫోన్ చేసి సమాచారం అందించే విధంగా అవగాహన కల్పించాలని కోరారు.

పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్తులకు శిక్షలు పడేలా ప్రతి ఒక్క పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈసమీక్షా సమావేశంలో అదనపు ఎస్పి వి. శ్రీనివాసులు, కాటారం, భూపాలపల్లి డిఎస్పీలు ఏ రాములు, జి. రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పి కిషోర్ కుమార్, డీపీఓ సూపరింటెండె%శీ%ట్ సోఫియా సుల్తానా, ఇన్స్పెక్టర్లు రాజిరెడ్డి, పెద్దన్న కుమార్, వాసుదేవరావు, అజయ్, జితేందర్ రెడ్డి, జానీ నరసి%శీ%హులు, కిరణ్, వెంకట్, రంజిత్ రావ్, సతీష్, సంతోష్ పాల్గొన్నారు.

# ‘శ్రీనివాసరావు హంతకులను శిక్షించాలి’



**మహా ముత్తారం నవంబరు 23 మేజర్ న్యూస్ సూర్య :** మహా ముత్తారం మండల కేంద్రంలోని పత్రిక విలేకరుల సమావేశంలో మాలభేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలోని చంద్రుగొండ మండలం ఎర్రబోడు గ్రామంలో జరిగిన అటవీశాఖ అధికారి శ్రీనివాస్‌రావు గారి దుర్మరణానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. గడిచిన ఎనిమిదిన్నర సం లుగా పోడుభూముల సమస్యలను పరిష్కరించకుండా, గిరిజనులను మోసగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి,నేటి దురదృష్టకర సంఘటనకు కారకులైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడం సిగ్గుచేటని అన్నారు. పోడు భూములకు పట్టాలిస్తామని ఎన్నోసార్లు బూటకపు వాగ్దానాలతో ఒకపక్క రైతులను నమ్మిస్తూ, ఇంకోపక్క రైతులపై ఫారెస్ట్ అధికారులను రెచ్చగొడుతూ ఈ కల్లోల పరిస్థితులకు ప్రధాన కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ అని విమర్శించారు. విధి నిర్వహణలో భాగంగా రైతులతో జరిగిన కొట్లాటలో దుర్మర ణంపాలైన శ్రీనివాస రావుగారి ఆత్మ శాంతించాలని వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూ తిని తెలియజేస్తూ కోటి రూపాయలు ఇచ్చి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. అక్కల బాపు యాదవ్, గణేష్, సంతోష్ పాల్గొన్నా రు.

# అధికారులందరూ అభివృద్ధికి తోడ్పడాలి

## ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి



**టేకుమట్ల నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:** ప్రజా ప్రతినిధులు అధికారులందరూ సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి తోడ్పడాలని స్థానిక ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అనిత అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులతో జరిగిన సమీక్ష సమావేశానికి ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రోడ్లకు ఇరువైపులా నాటిన చెట్లకు తప్పనిసరిగా ట్యాంకర్ ద్వారా నీరు అందించాలని అన్నారు. పల్లె ప్రకృతి వనాలలో పెంచుతున్న మొక్కలను గ్రామపంచాయతీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించేలా కార్యదర్శులు చూడాలన్నారు. పంచాయతీ కార్యదర్శు లు సమయానికి గ్రామాల్లోకి వెళ్లి గ్రామలలో జరిగే అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా పంచాయతీ కార్యదర్శులు అందరూ పనిచేయాలని పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీ ఓ మాధవి, టెక్నికల్ అసిస్టెంట్ మహేందర్, జూనియర్ అసిస్టెంట్ రామ్మూర్తి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతను వెలికి తీసేందుకే కళా ఉత్సవాలు

## డిఇఓ రాజేందర్

**భూపాలపల్లి,టౌన్ నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:** విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే జిల్లా స్థాయి కళా ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్య శాఖ అధికారి ఎం రాజేందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ అధ్యక్షతన కళా ఉత్సవాలలో రెండవ రోజు నృత్యం శాస్త్రీయ, జానపద విభాగము చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. 32 మంది అన్ని మండలాల నుండి 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు బాల బాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డి ఈ ఓ మాట్లాడుతూ ఈ కళోత్సవంలో భాగంగా విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ప్రభుత్వము నిర్ణయించి విద్యార్థి దశ నుంచే వారిని ప్రోత్సహించడం జరుగుతుందని, అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ కరుణాకర్, సూపరింటెండెంట్ శ్రీధర్ , కుసుమ కృష్ణమోహన్, ఆదర్శ పాఠశాల గణపురం ప్రిన్సిపాల్ సుమన్, శ్రీకాంత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# విగ్రహాలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## కేజీకేఎస్ జిల్లా కన్వీనర్ బత్తిని శంకర్ గౌడ్

**గణపురం, నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:**హనుమకొండ జిల్లా దుగ్గొండి మండలం మందపల్లి గ్రామంలో గౌడ కుల ఆరాధ్య దైవాలైన కంఠ మహేశ్వరుడు, రేణుక ఎల్లమ్మ వనం మైసమ్మల విగ్రహాలను ఈనెల 22న ధ్వంసం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి జిల్లా కేజీ కేస్ జిల్లా అధ్యక్షుడు బత్తిని శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గౌడ కులస్తులు ఆరాధించే దేవత మూర్తుల విగ్రహాలను ధ్వంసం చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఈ దుశ్చర్యకు పాల్పడ్డ నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గునుగంటి రవి గౌడ్ చెరుకు భాస్కర్ గౌడ్ నారగాని ఎల్ల స్వామి గౌడ్ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి

## మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

## పలు సమస్యలపై అధికారులతో చర్చ



**రేగొండ నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:** అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు.బుధవారం రేగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర అధికారులు, ప్రజాప్రతినిధులతో పలు సమస్యలపై చర్చించి మాట్లాడారు. మండలంలోని ప్రతి రైతుకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండి లాభసాటి పంటల సాగుపై మరింత అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టి రైతులను ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టేలా చూడాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.మండల కేంద్రంలో విద్యుత్ అధికారుల పని తీరుపై వస్తున్న విమర్శలను తొందర్లోనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా చూసుకోవాలని ఏ ఈ కనకయ్యను మందలించారు. యాసంగి పంటలకు నీరు అందించేలా చెరువుల్లో నీటి ఎద్దడి చూసి ఎస్సారెస్పీ కాలువల ద్వారా యాసంగి పంటలకు నీరు అందించాలని ఎస్సారెస్పీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు వైద్య సదుపాయం ప్రజలకు అందేలా చూసుకోవాలని డాక్టర్ నిహారికను ఆదేశించి డిఎంహెచ్వో శ్రీరామ్ తో ఫోన్లో మాట్లాడి 24 గంటల వైద్య సదుపాయం అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపి నేను ఆకస్మిక తనిఖీ చేసినపుడు 24 గంటల వైద్య సదుపాయం ఉండకపోతే తగిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అలాగే భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంద పడకల ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రజాప్రతినిధులు చూసుకునే బాధ్యత ఉందన్నారు. పలు సర్వసభ్య సమావేశాల్లో మిషన్ భగీరథ లీకేజీలపై పలు సమావేశాల్లో వచ్చిన ఫిర్యాదులను అధికారులు ఇంకా పూర్తి చేయలేదని ఎమ్మెల్యే గండ్ర మిషన్ భగీరథ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తు త్వరతగిన పనులు పూర్తి చేసి ప్రతి గ్రామంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మిషన్ భగీరథ నల్లాలు ఏర్పాటు చేయాలని ప్రతి ఇంటికి నీరు అందేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో మండల సమైక్య భవనం ఏర్పరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయించిందని సర్పంచులు అధికారులు కలిసి వెంటనే స్థల నిర్ణయాలు చేసుకుంటే నిధులు మంజూరు చేస్తానని ఆ వెంటనే భవన నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్ఞన్ రావు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దాసరి నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ కుందూరు ఉమారాణి విద్యాసాగర్ రెడ్డి, తాసిల్దార్ షరీఫుద్దీన్, ఎంపీడీవో సురేందర్ కోటంచ ఆలయ చైర్మన్ మాదాడి అనిత కరుణాకర్ రెడ్డి, సర్పంచులు నడిపెల్లి శ్రీనివాసరావు, కుసుంబా రంజిత్, అంబాల చందు, పాతపల్లి సంతోష్,పబ్బ శ్రీనివాస్, కుంట తిరుపతి, దండ బోయిన సంతోష్, బుర్ర భాగ్యలక్ష్మి, ఐలయ్య,కట్ల రాణి, ఎంపీటీసీలు మైసా సుమలత, శనిగరపు వెంకన్న, ఐలి శ్రీధర్, కేశిరెడ్డి ప్రతాప్ రెడ్డి, సునీత, హమీద్, ఆయా శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గబ్బెట గ్రామంలో కట్టడి-ముట్టడి



**రఘునాథపల్లి నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:**-మండలంలోని గబ్బెట గ్రామంలో బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఏసీపీ రఘుచందర్ ఆధ్వర్యంలో కట్టడి ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. గబ్బెట గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ జిట్టబోయిన రాజు అధ్యక్షత వహించగా ఏసీపీ డీ.రఘుచందర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని మద్యం సేవించి, హెల్మెట్ ధరించకుండా, నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపరాదని ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిచిత వ్యక్తులపట్ల పోలీసులకు సమాచారం అందించాలని కోరారు అదేవిధంగా ప్రజలు 100 డైల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో రఘునాథపల్లి, స్టేషన్ఘన్పూర్ సిఐలు ఆర్ సంతోష్ . రాఘవేందర్ .ఎస్సైలు వీరేందర్, వినయ్ కుమార్. ప్రవీణ్. ఏఎస్సై లు పోలీస్ సిబ్బంది. వార్డు సభ్యులు మమ్మద్ రంజాన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# రైతులు పండించిన ప్రతీ గింజకు న్యాయం చేస్తాం

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## రైతులకు మిల్లర్లకు ఎలాంటి సంబంధం లేదు

## ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**రేగొండ నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:** రైతులు పండించిన ప్రతి గింజకు న్యాయం చేసేలా కొనుగోలు చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు.బుధవారం రేగొండ మండలం రంగయ్యపల్లి, రేపాక,బాగిర్తిపేట గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రారంభించారు.ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు.కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏ రైతు కూడా తన పంటను కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవద్దన్నారు.తేమ శాతం లేదని, భ్రమలు పడవద్దని, రైతులకు,మిల్లర్లకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు.రైతులు అధైర్యపడవద్దని ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు.20 రోజుల్లో రైతులకు తమ ఖాతాలో నగదు జమ అవుతుందన్నారు.సాధారణ రకం వంద కేజీలు రూ.2040 గ్రేడ్ ఎ రకం రూ.2060 అని తెలిపారు.సొసైటీల వద్ద గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, పిఏసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞాన్ రావు, జెడ్పి కోఆప్షన్ సభ్యులు రహీం, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మోడ ఉమేష్ గౌడ్, కుందూరు విద్యాసాగర్ రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ మటిక సంతోష్, కోడవటంచ ఆలయ చైర్మన్ మాదాడి అనిత కర్ణాకర్ రెడ్డి, గండ్ర యువసేన మండల అధ్యక్షుడు గంజి రజనీకాంత్, సర్పంచులు దగ్గు సంధ్య వెంకన్న, నడిపెల్లి శ్రీనివాసరావు, కుసుంబా రంజిత్, పొన్నగంటి తిరుపతి, పబ్బ శ్రీనివాస్ గౌడ్, గంగుల రమణారెడ్డి, ఎంపీటీసీలు వెంగళ రామ నరసయ్య, మైస సుమలత బిక్షపతి, బోట్ల కవిత రవి సామ్రాట్, టిఆర్ఎస్ నాయకులు కొల్గురి రాజేశ్వర్ రావు, చల్లగురుగుల సుదర్శన్, మహేందర్, జూపాక నీలాంబరం,తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు జడ్పిటిసి పరామర్శ



**చిట్యాల, నవంబర్ 23 మేజర్ న్యూస్:** మండల కేంద్రం తో పాటు చైన్ పాక గ్రామాల్లో మృతి చెందిన మృతులకు టుంబ సభ్యులను బుధవారం జెడ్పిటిసి గొర్రె సాగర్ పరామర్శించారు. రామ్ నగర్ కాలనీ లో ముత్యాల రాజమ్మ మృత దేహానికి నివాళి అర్పించారు. వెంకట్రావుపల్లె (సి) గ్రామానికి చెందిన మహమ్మద్ రజాక్ అనారోగ్యం తో మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. చైన్ పాకలో ఇటీవల మరణించిన పొన్నాల అంకుష్ కుటుంబ సభ్యులను పరామర్శించి సాగర్ ఓదార్చారు. ఆ యన వెంట తెరాస మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, ఇంచార్జి సర్పంచ్ ఆకుల రవీందర్, చైన్ పాక సర్పంచ్ రేణిగుంట్ల స్వరూప, సదానందం, ఉపసర్పంచ్ రాజేందర్, మండల్ నాయకులు చింతల రమేష్, గుర్రం తిరుపతి గౌడ్, ఎండి రాజ్ మహమ్మద్, బుర్ర శ్రీధర్, పిట్ట సురేష్, గుండ రవీందర్, చిలుముల రమణాచారి, పెరుమాండ్ల రవీందర్, చేరి రవీందర్, అరెపెల్లి సమ్మయ్య, నరసింహారాములు, మాసు రమేష్, వార్డు సభ్యులు తొగరు జ్యోతి, కటుకూరి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ యువతి యువకులు ఓటు హక్కును పొందాలి

చిట్యాల నవంబర్ 23 మేజర్ న్యూస్: 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి యువకులు ఓటర్ నమోదు చేయించుకోవాలని స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రములోని జూనియర్ కాలేజీ లోని 18 సంవత్సరాలు పై బడిన యువతి యువకులకు ఓటరు నమోదు కొరకు అవగాహన సదస్సు నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెలలో ఓటర్ నమోదుపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామయ్య, నోడల్ అధికారి సమ్మయ్య, మండల గిర్దావర్ రాజు, కళాశాల లెక్చరర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అప్పులు తాళలేక రైతు ఆత్మహత్య

రేగొండ నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: అప్పుల ఇబ్బందులు తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో జరిగింది. పోలీసులు,మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మోరే ప్రభాకర్ (49) తనకున్న భూమిలో వ్యవసాయం చేసుకుంటూ, పరకాలలో అమాలి పని కూడా చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు.ఈ క్రమంలో గత కొంతకాలంగా పంట రాకపోవడంతో అప్పుల పాలయ్యాడు.ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక బుధవారం తెల్లవారుజామున వ్యవసాయ భూమి వద్ద చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.మృతుని భార్య కరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.మృతునికి ఇద్దరు కూతుర్లు కుమారుడు ఉన్నారు.

## ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీ

**గార్ల నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) :** ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలోని మండలానికి చెందిన 59 సంవత్సరాల లోపు చనిపోయిన ఎనిమిది మంది రైతులకు డిసిసిబి ఖమ్మం గారి గ్రూప్ ఇన్సూరెన్స్ నుండి ఒక్కొక్క రైతుకు మంజూరైన 50000 రూపాయల చెక్కులను వారి నామినీలకు స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి ఉపాధ్యక్షులు గంగావతు లక్ష్మన్ నాయక్ డైరెక్టర్ లు శ్రీనివాస్ రావు పతంగి సత్యనారాయణ రైతులు వెంకన్న సంజీవరెడ్డి



మంద శ్రీను సీతఓ సింగు వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల క్రీడా పోటీలు ప్రారంభం

### మంత్రి సత్యవతి రాథోడ్

**మహబూబాబాద్, ప్రతినిధి నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) :** డిసెంబర్ మూడో తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో రాష్ట్ర గిరిజన, స్త్రీ- శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను ప్రారంభించారు.

**జెండా ఊపి ఆటల పోటీలను ప్రారం భించిన మంత్రి సత్యవతి** దివ్యాంగులతో కలిసి ఆటలు ఆడి వారిలో నూతన ఉత్సాహాన్ని నింపారు మంత్రి సత్యవతి. నాలుగు విభాగాల్లో దివ్యాంగుల క్రీడా పోటీలు నిర్వహించారు. దివ్యాంగుల క్రీడా నిర్వహణ కోసం 25 వేల రూపాయలు ఖర్చు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుంది అన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగుల సంక్షేమా నికి అధిక ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. దివ్యాంగులను క్రీడల్లో సైతం ప్రోత్సాహి స్తూ, వారి ఆత్మగౌరవాన్ని మరింత పెంచుతు న్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఏటా 18 వందల కోట్లు ఖర్చు చేస్తూ ,రాష్ట్రంలో సుమారు 5 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. ఈ ఘనత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని, అవకాశాలను అంది పుచ్చు కుని జీవితంలో మరింత ముందుకు వెళ్లాలి. ఈ జిల్లా మంత్రిగా మీ మధ్యలో పుట్టి, పెరిగిన బిడ్డగా నావంతుగా చేతనైనంత సహాయం అందించడానికి ఎల్లప్పుడు ముందుంటాను అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్ తో పాటు, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు, జిల్లా కలెక్టర్ శశాంక ఇతర అధికారులు పాల్గొన్నారు.





## వృత్తి నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు



### మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు

**కేసముద్రం, నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):** మార్కెట్ లో పనిచేసే ఉద్యోగులు,సిబ్బంది అంకితభావం, వృత్తి నిబద్ధతతో పనిచేస్తే రైతులు, ప్రజల నుంచి చక్కని గుర్తింపు లభిస్తుందని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి నారాయణరావు అన్నారు. బుధవారం మార్కెట్ డేటా ఎంట్రీ ఆపరేటర్ పొదిల మధుసూదన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయనను చైర్మన్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు మాట్లాడుతూ.. మార్కెట్ పేరు ప్రతిష్టలతో పాటు ఆదాయాన్ని పెంపొందించినందుకు ఎంతో సంతోషంగా ఉందని,ఇదే స్ఫూర్తిని ఇకముందు కూడా కొనసాగించాలని, మార్కెట్ కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. తరతమ బేధాలు లేకుండా అంతా కలిసికట్టుగా మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది భాస్కర్, ముత్తయ్య, శీను, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నది తెలంగాణ ప్రభుత్వం

### టి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య



**పెద్దవంగర మేజర్ న్యూస్ (సూర్య) నవంబర్ 23 :** ఈరోజు పెద్ద వంగర టి ఆర్ ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు రాష్ట్ర మంత్రి సహాకారంతో బిసి తండాకు చెందిన ధరవత్ అమర్ సింగ్ కు 25వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, టిఆర్ఎస్ నాయకులు ధరవత్ దేవేందర్, మండల పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గద్దల వెంకన్న, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు భూక్యా పాండు,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దంతలపెల్లి ఉపేందర్, జెడ్ పి ఎస్ ఎస్ పెద్దవంగర విద్య కమిటీ చైర్మన్ సుంకరి అంజయ్య,నాయకులు ధరవత్ సీతారాం, ధరవత్ భీము తదితరులు పాల్గొన్నారు..

## ఆర్ఎస్పీ నాయకత్వంలో బహుజన రాజ్యాధికారం సాధిస్తాం

### బీఎస్పీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు యల్.విజయ్ కాంత్

**మరిపెడ,నవంబర్ 23,మేజర్ న్యూస్ (సూర్య) :** తెలంగాణ రాష్ట్రంలో ఆర్ ఎస్ పి నాయకత్వంలో బహుజన రాజ్యాధికారాన్ని సాధిస్తాం అని జిల్లా అధ్యక్షులు యల్. విజయ్ కాంత్ అన్నారు. డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షుడు గుండె రామనర్సయ్య అధ్యక్షతన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ 55వ జన్మదినం పురస్కరించుకొని మరిపెడ మున్సిపాలిటీ కేంద్రము లో బైక్ ర్యాలీని కార్గిల్ అమర వీరుల స్తూపం నుండి అబ్బాయి పాలెం వరకు నిర్వహించి అనంతరం. ఆర్ అండ్ బి అతిథి గృహం ముందు కేక్ కట్ చేసి మీఠాయి పంచి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంచి అనంతరం జిల్లా అధ్యక్షుడు ఎల్. విజయ్ కాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 70 ఎమ్మెల్యే సీట్లు ప్రకటించిన ఏకైక నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని అది బియస్పి తోనే సాధ్యం అని అన్నారు .ఈకార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ భాషిపంగ్ నవత ,జిల్లా ఉపాధ్యక్షుడు తగరం నాగన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐతం ఉపేందర్, జిల్లా కార్యదర్శి ఐనాల పరుశరాములు, జిల్లా ఇసి మెంబర్ ఎడ్ల శ్రీను, అసెంబ్లీ ఇంచార్జీ ఆలు అభినాయక్ , అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి తగరం శ్రీరామ్, అసెంబ్లీ కోశాధికారి భాషిపంగ్ మహేందర్, మరిపెడ మండల నాయకులు భారతి ధారవత్ మహిళా కన్వీనర్, జినుక రామకృష్ణ,కొండ్రు పరుశరాములు, ప్రకాశ్ జినుక,జిన్న అప్పయ్య,వడ్లకొండ మల్సూర్,గుగులోత్ బాస్ నాయక్,తేజవత్ వెంకన్న,జినక క్రిష్ణమూర్తి,పొలెపాక ప్రవీణ్ కుమార్, డోర్నకల్ మండల నాయకులు గుగులోత్ రవిందర్ నాయక్,పవన్, తరుణ్, రామ్,చంటి ,గుడిపాటి సాయి, తదితరులు పాల్గొన్నారు



## మంత్రికి వినతి పత్రం అందజేత



**దంతాల పల్లి, నవంబర్, 23 మేజర్ న్యూస్ (సూర్య) :** పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల బిల్లులు మంజూరు చేయాలని దంతాలపల్లి మండల పరిషత్ కార్యాలయానికి నూతనభవనాన్ని మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను కలిసి.. ఆయా..మండలాలకు చెందిన నాయకులతోపాటు వినతిపత్రం అందజేసిన మహబూబాబాద్ యంపి మాలోత్ కవిత పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార దిశగా పనిచేయాలి

### అజ్మీర వెంకన్న

**గార్ల నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) :** బిఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో బహుజనులు అందరూ ఏకమై బహుజన రాజ్యాధికార దిశగా పనిచేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి వారి యొక్క ఆశయాలను సాధించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్ కిరణ్ కుమార్ చంటి సంపత్ హౌసింగ్ రాంకుమార్ పృథ్వి తదితరులు పాల్గొన్నారు.



# బహుజన రాజ్యాధికార స్థాపనే ఆర్ఎస్పీ లక్ష్యం



**టేకుమట్ల నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న బహుజన రాజ్యాధికారం స్థాపనే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ( అడిషనల్ డీజీపీ రిటైర్మెంట్) 55వ జన్మదినం పురస్కరించుకొని టేకుమట్ల మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ప్రతిజ్ఞ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు భోజనం సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సంగి రవి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సుదీర్ఘకాలం ఐపీఎస్ పదవిలో కొనసాగుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్ల రాష్ట్ర కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టి సాంఘిక సంక్షేమ హాస్టల్లో చదువుతున్న ఎందరో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ చక్కటి క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించడం కోసం ఆయా సంస్థలలో పని చేసే సిబ్బందికి ఎప్పటికప్పుడు విధుల పట్ల అంకిత భవంతు పనిచేయాలని ఆదేశాలు జారీ చేస్తూ, ఆకస్మిక తనిఖీలు చేస్తూ సాంఘిక సంక్షేమ విద్యార్థుల జీవితాల్లో వెలుగులుంపిన

## ఘనంగా డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

మహా మేధావి అని ఆయన అన్నారు. సాంఘిక సంక్షేమ గురుకులల్లో చదువుకునే విద్యార్థినీ విద్యార్థుల చేత ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి చరిత్రకెక్కించిన ఘనత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కే దక్కిందని, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చూపిన మార్గంలో గర్భిణీ విద్యార్థులు చదువుకొని డాక్టర్లుగా, ఇంజనీర్లుగా ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్నారని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు సంగి రవి అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ కో కన్వీనర్ మాడుగుల వెంకట్, డీఎస్పీ మండల నాయకులు ఆకినపల్లి మహేందర్, సంగి రవివర్మ,కొల్గూరి సదానందం, గసికంటి అశోక్, సంగీ మధుకర్, సంగి అంజి, పవన్, కళ్యాణ్, సంగి వంశీ, రవి, మల్లయ్య,రాజ కొమురయ్య, అఖిల్, బిక్షపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెలిశాల ఉన్నత పాఠశాల లో సైబర్ నేరాలపై అవగాహన



**టేకుమట్ల నవంబర్ 23 మేజర్ న్యూ సూర్య:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉన్నత పాఠశాలలో టేకుమట్ల పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉన్నత పాఠశాలలో సైబర్ నేరలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఉమెన్ కానిస్టేబుల్ హర్షిత రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా ఆన్లైన్ యాప్లు, సోషల్ నెట్వర్క్ యాప్స్, డెబిట్, క్రెడిట్ కార్డుల లో అనేక మోసాలు సంభవిస్తున్నాయని, అట్టి యాప్ ల ద్వారా వచ్చిన ఓటీపీతో మోసాలు జరుగుతున్నాయని, అనేక ఫేక్ వీడియో కాల్స్ తో ప్రజలను ఇబ్బంది పెట్టే ముఠాలు అనేకం తయారయ్యాయని, అట్టి విషయంలో విద్యార్థిని విద్యార్థులు గ్రామీణ ప్రాంత యువకులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సైబర్ నేరం సంభవిస్తే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఉమెన్ కానిస్టేబుల్ హర్షిత రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఇంతియాజుద్దీన్, కానిస్టేబుల్ మహేందర్, ఉమెన్ కానిస్టేబుల్ రంజిత, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తాడిచర్ల హమాలీలకు ఉపాధి చూపండి



**మల్హర్ నవంబర్ 23 మేజర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రమైన తాడిచర్ల హమాలీలకు టియస్ జెన్కో ఓపెన్ కాస్ట్ లో ఉపాధి చూపించాలని హమాలీ కార్మికులు బుధవారం మండల పరిషత్ కార్యాలయం సమీపంలో రోడ్డు పై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా హమాలీ కార్మికులుగా జీవనం సాగిస్తున్న తమకు టియస్ జెన్కో ఉపరితల బొగ్గు క్రింద వ్యవసాయ భూములు కోల్పోయి పని దొరకడం లేదని ఉపాధి కరువై తమ కుటుంబాలు వీధిన పడ్డాయని అనేక సార్లు తమను ఆదుకుని ఉపాధి చూపించాలని వినతిపత్రాలు, ఆందోళనలు నిర్వహించిన తమను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గు లారీల ట్రాన్స్ పోర్ట్ యజమానులు తమకు బొగ్గు లారీలపై బొగ్గును నేర్పి పట్టా (కవర్స్) కప్పే పని కల్పించాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేసి ఉపాధి చూపే వరకు ఆందోళన కొనసాగిస్తామని గంట పాటు ఆందోళన నిర్వహించారు.

విషయం తెలుసుకున్న కొయ్యూరు ఎస్ఐ తనుగుల సత్యనారాయణ, ఏఎస్ఐ కుమారస్వామి లు చేరుకుని ట్రాన్స్ పోర్ట్ యజమానులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు. ఈ కార్యక్రమంలో హమాలీలు చాట్లపెల్లి శ్రీనివాస్, కుమ్మరి శ్రీను, బండారి మల్లయ్య, తుంగపెల్లి సుమన్, కుర్రి రాజయ్య, జంజైర్ల సారంగు, మహేందర్, సమ్మయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖ అధికారి హత్య కు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



**మహాదేవపూర్. నవంబర్23.మేజర్ న్యూస్ సూర్య :** భద్రాద్రి జిల్లాలో అటవీశాఖ అధికారి శ్రీనివాస్ నుగుట్టుకోయలు దాడి చేసి ఘటనలో మృత్యు వాతపడిన నేపథ్యంలో అసువులు బాసిన రేంజర్ శ్రీనివాస్ ఆత్మ శాంతించాలని కోరుతూ మహాదేవపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో మండల అటవీశాఖ అధికారులు సిబ్బంది కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన ఆత్మ శాంతించాలని 2 నిమిషాలు మౌనం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అటవీ శాఖ సిబ్బందికి రక్షణాలేకుండా పోతుందని తమ రక్షణ కోసం ఆయుధాలను సమకూర్చలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో పోడు భూముల సమస్య తీవ్ర స్థాయిలో ఉంటున్న తాము తీవ్ర మనో వేదనకు గురవుతున్న ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న తమ కు భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో రేంజర్ కమలతో పాటు మహాదేవపూర్ అటవీ శాఖ అధికారులు సిబ్బందికి పాల్గోన్నారు.

# బావిలో పడి వృద్ధుడు మృతి



**చిట్యాల నవంబర్ 23 మేజర్ న్యూస్:** మతి స్థిమితం లేని ఓ వృద్ధుడు బావిలో పడి మృతి చెందిన ఘటన బుధవారం మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. భూపాలపల్లి మండలం కొత్త పల్లి (ఎస్ఎం) గ్రామానికి చెందిన జంగ రాజయ్య (54) గత కొన్ని సంవత్సరాలు నుండి మతి స్థిమితం కోల్పోయాధు. మృతుడి బంధువులు టేకుమట్ల మండలం రామకృష్ణపూర్ (వి) గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గ మధ్య లోని శాంతినగర్ వ్యవసాయ బావిలో పడినట్లు ప్రత్యేక సాక్షులు తెలిపారు. సమా చారం తీయగానే స్థానిక పోలీసులు గ్రామస్తుల సాయంతో బావి లో పడిన వృద్ధుని మృత దేహాన్ని వెలికితీశారు. మృతుని సోదరుడు జంగ రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ మధుసూదన్ తెలిపారు.

# అందుకు తండ బస్ సర్వీస్ సమయాన్ని మార్చాలి



**చిట్యాల, నవంబర్ 23 మేజర్ న్యూస్:** పరకాల ఆర్టీసీ డిపో నుంచి చిట్యాల మండల కేంద్రం నుంచి అందుకుతండ కు వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీస్ సమయాన్ని మార్చాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ వేల్పుల రాజకుమార్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం అందుకుతండ మార్గంలో బస్ సౌకర్యం ఆలస్యంగా నడవడం వలన విద్యార్థులు ఇంటికి వెళ్ళే సరికి రాత్రి అవుతుందన్నారు. దీంతో విద్యార్థుల తల్లి తండ్రులు ఆందోళనకు గురి అవుతున్న దృష్ట్యా విద్యార్థుల సౌకర్యార్థం సాయంత్రం ఐదున్నరకు బదులు 4:30 గంటల సమయానికి మార్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కలశాల అధ్యక్షుడు సాయితేజ, గణేష్, వినయ్, పవన్, రాకేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్హర్ లో కబ్జాకు గురివుతున్న చెరువులు

## పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు....

**మల్హర్ నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య :** మండలంలోని మల్లారంగ్రామపంచాయతీ పరిధిలోని చిన్న చెరువు కబ్జా కోరల్లో చుక్కుకుంది.కొన్ని సంవత్సరాలుగా యధేచ్ఛగా పలువురు కబ్జాకు పాల్పడుతున్న సంబంధించిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయకట్టు రైతులు వాపోతున్నారు. మండలంలోని అన్ని గ్రామా పంచాయతీల చెరువులు రోజుకింతా కబ్జాకు గురవుతుంది,కాపాడాలని సంబంధించిన అధికారులకు ఆయకట్టు రైతులు పలుమార్లు విన్నవించిన అధికారులు మాత్రం కబ్జాదారులు ఇచ్చే మామూళ్ల మత్తుకు తలొగ్గి పట్టించుకోవడం లేదని



వాపోతున్నారు.ఇప్పటికైనా చెరువును కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోని చెరువులను కాపాడాలని, లేదంటే భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని ఆయకట్టు రైతులు హెచ్చరిస్తున్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

## రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు



**నర్సంపేట(నవంబర్ 23)మేజర్ న్యూస్ సూర్య :** ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు అన్నారు, రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని బుధవారం నర్సంపేట ఆర్టీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది,అనంతరం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఏళ్లు గడిచిన కూడా ఇప్పటివరకు ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు,నర్సంపేట నియోజకవర్గంలో వేలాది మంది పేదలు అనేక సంవత్సరాలుగా ఇంటి స్థలాలు లేక కిరాయి ఇండ్లలో ఉంటూ జీవనాన్ని కొనసాగిస్తు అద్దెలు కట్టలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు, ఎనిమిదిన్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించని పరిస్థితి ఉందని అన్నారు, నర్సంపేట పట్టణంలో డబుల్ బెడ్రూం ఇండ్లు కడతామని శంకుస్థాపన చేసి భూమిలో ప్రజలకు అవసరాలకు ఉపయోగపడే ఆసుపత్రికి కడుతున్నందుకు సంతోషిస్తున్నామని, కానీ మిగతా మిగిలిపోయినటువంటి భూమిలో డబుల్ బెడ్ రూమ్ లు కట్టించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు,

గ్రామీణ ప్రాంతాలలో అనేకమంది పేదలు ఇంటి స్థలాలు ఉన్నప్పటికీ వారికి కట్టుకునే స్థామత లేక ఇల్లు నిర్మించుకోకుండా పూరి గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పరిస్థితి ఉందన్నారు, మొదటగా ఇంటి స్థలం ఉన్న వారికి ఐదు లక్షలు ఇస్తామని చెప్పి , అసెంబ్లీలో మూడు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి ఏ ఒక్కరికి కూడా మూడు రూపాయల కూడా ఇవ్వలేదని అన్నారు, మూడు లక్షల రూపాయలు ఇస్తామన్న ఆలోచనను కనీసం ఐదు లక్షల రూపాయలు ఇచ్చే విధంగా చేయాలని అన్నారు, నర్సంపేట పట్టణంలో పేదలు అనేక సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని వారికి కనీస సౌకర్యాలు అయినటువంటి పరిస్థితి ఉందని అనేకసార్లు అధికారులకు చెప్పినప్పుడు కూడా పట్టించుకునేటువంటి పరిస్థితి లేదని ఇప్పటికైనా పేదలు వేసుకున్నటువంటి గుడిసెలకు కనీస సౌకర్యాలు కల్పించి పట్టాలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ కట్టు ఇవ్వాలని అన్నారు, ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి వాగ్దానాలను అమలు చేయాలని ప్రజా సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భవిష్యత్తు పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన కుమార్ స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నమిండ్ల స్వామి,హన్మకొండ శ్రీధర్, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలుగుజ్జుల ఉమా, ప్రజా సంఘాల జిల్లా నాయకులు బోళ్ల సాంబయ్య, చింతకింది తిరుపతి, గడ్డమీది బాలకృష్ణ, పుచ్చకాయల నరసింహారెడ్డి, సింగారపు బాబు,మొలుగురి రాజు, కలకోటి అనిల్,ఎండి ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, జగన్నాథం కార్తీక్ ,ఉదయగిరి నాగమణి, జాటోత్ వీరన్న,పైస గణేష్ జెట్టి విజయ లక్ష్మి నరసింహారాములుతదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- పెన్షనర్లకు ప్రతినెల మొదటి తారీకు లోనే వారి ఎకౌంట్ లో పెన్షన్ జమ చేయాలి

పెన్షనర్ల సంఘం రాష్ట్ర కన్వీనర్ టి.సీతారాం



**మరిపెడ, ఆయుధం :** రిటైర్డ్ ఉద్యోగుల ఆల్ పెన్షనర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ టి సీతారాం అన్నారు. మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక విద్యా వనరుల కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘ సమావేశం జిల్లా అధ్యక్షులు గాదె అశోక్ రెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీతారాం మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగి చనిపోతే వారి అంత్యక్రియల కోసం 30 వేల రూపాయలు ప్రభుత్వం తక్షణమే ఇవ్వాల్సి ఉన్నది, కానీ దానిని అమలు చేయకుండా ప్రభుత్వం మొండికేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్లకు ప్రతినెల మొదటి తారీకు లోనే వారి ఎకౌంట్ లో పెన్షన్ జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, పెన్షనర్లుగా 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి ఫుల్ పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.రిటైర్డ్ ఉద్యోగులుగా అనేక ఆరోగ్య సమస్యలతో సతమత అవుతున్న మాకు ప్రభుత్వం మెడికల్ సౌకర్యాలను కల్పించాలని. ఆ విధంగా ఈఎస్ఐ కార్డులు అందరికీ ఇవ్వాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఆల్ పెన్షనర్ల ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని లేనియెడల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గాంధీ పార్క్ ఎదురుగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు గాదె అశోక్ రెడ్డి, కార్యదర్శి జి వీరయ్య, మండల ప్రధాన కార్యదర్శిజి వీరయ్య, సంఘం నాయకులు వెంకటయ్య, రామ్మూర్తి, ఇద్దయ్య, కొమరయ్య, వీరస్వామి, ఎస్.కె మదర్, మహిళ అధ్యక్షురాలు బి ప్రేమలత, ఉష, కమల, అనసూర్య, తదితరులు ఉన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగపర్చుకోవాలి



**కేసముద్రం ,నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):** కృష్ణ కేసముద్రం పసుపు ఉత్పత్తిదారుల సంస్థలో ఉన్న 1063 మంది రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగపరుచుకోవాలని, చెత్తాచెదారం లేకుండా ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఆత్మ చైర్మన్ నెహ్రూ రెడ్డి , కృష్ణ పసుపు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ నీలం దుర్గేష్ అన్నారు. బుధవారం కేసముద్రం విలేజ్ లోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన కృష్ణ కేసముద్రం పసుపు ధాన్యం కొనుగోలు కేంద్రంలో సంఘం అధ్యక్షులు నీలం దుర్గేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా ఆత్మ చైర్మన్ నెహ్రూ రెడ్డి, కృష్ణ కేసముద్రం రైతు ఉత్పద్దాల సంస్థ చైర్మన్ నీలం దుర్గేష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంస్థలో ఉన్న రైతులందరూ సద్వినియోగపరచుకొని నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, వాతావరణ పరిస్థితులు సరిగా లేనందున రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలియ జేశారు.

ఈ కార్యక్రమంలో కేసముద్రం విలేజ్ సర్పంచ్ ఎన్నామల ప్రభాకర్, ఎంపీటీసీ కొ మ్ము స్వాతి రాహుల్ ,పి ఎస్ ఎస్ డైరెక్టర్ నాగ య్య ,కృష్ణ కేసముద్రం సంస్థ డైరెక్టర్ ఫైనాన్స్ రావుల వినయ్ రెడ్డి, డైరెక్టర్స్ గుండు దామోదర్ , మాసాడి శ్రీనివాస్ ,కముటం శ్రీనివాస్,కూమారస్వామి , శాగంటి శ్రీనివాస్ , పాశం పుల్లారెడ్డి ,శ్రీనివాస్,లక్కాకుల నర్సయ్య ,రేణుకుంట్ల నర్సయ్య, మల్లేశం, రామచంద్రు, వ్యవసాయ విస్తరణ అధికారి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సవరణ బిల్లును నిలిపివేయాలి

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యుత్ ఉద్యోగుల ధర్నా



**కేసముద్రం, నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):**కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లును వెంటనే నిలిపివేయాలని ఎన్పీడీసీఎల్ బిసి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ ఐలయ్య డిమాండ్ చేశారు. విద్యుత్ ప్రైవేటీకరణను నిరసిస్తూ బుధవారం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేపట్టిన ధర్నాలో ఎన్ పి డి సి ఎల్ బీసీ సెల్ కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ ఐలయ్య ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఉద్యోగులు ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయొద్దని, కేంద్రం విద్యుత్ సవరణ బిల్లును నిలిపివేయాలంటూ ప్లకార్డులు చేబుని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు శ్రీరామోజు మహేశ్వర చారి, నాంపల్లి భద్రయ్య, ఎస్కే బషీర్, అజయ్, వెంకటేశ్వర్లు, ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెంట కుప్పగా మారిన బస్టాండ్ ను పునః ప్రారంభించాలి



**కేసముద్రం, నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య)::**కేసముద్రం మండల కేంద్రంలోని టీఎస్ ఆర్టీసీ బస్టాండ్ ను పునరుద్ధరించాలని తెలంగాణ వాచ్ డాగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్యాల వీరన్న డిమాండ్ చేశారు. కేసముద్రం బస్టాండ్ ఆవరణలోని పెంటకుప్ప వద్ద బుధవారం తెలంగాణ వాచ్ డాగ్ ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిట్యాల వీరన్న మాట్లాడుతూ 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ బస్టాండ్ శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు. బస్టాండ్ నిర్మించిన తొలి రోజుల్లో ఒకటి, రెండు రోజులు బస్సులు వచ్చి నిలిచాయని తెలిపారు. ఆ తర్వాత ఏనాడు ఈ బస్టాండ్ లోకి బస్సులు రాలేదని తెలిపారు. దీంతో బస్టాండ్ భవనం అనుబంధంగా నిర్మించిన మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరాయని తెలిపారు. బస్టాండ్ ఆవరణలో పశువులను కట్టేస్తూ పెంట కుప్పలు సైతం వేశారని చెప్పారు. ప్రస్తుతం పెరిగిన కేసముద్రం జనాభా, పట్టణ ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా బస్సులను బస్టాండ్లో నిలపాలని కోరారు. అంతకుముందు బస్టాండ్ భవనాన్ని మరమ్మతులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాదావత్ బాలు, గొట్టం సురేష్, ఠాకూర్ అనీల్, తుమ్మ సురేష్, గొట్టం నవీన్, హరిదాసు ప్రభాకర్, ఆకుల అనీల్, పాండురాజుల వెంకన్న, లకావత్ భరత్, బానోత్ బుడ్డానాయక్ పాల్గొన్నారు.

# జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ శిక్షణ దరఖాస్తుల స్వీకరణ

**రేగొండ నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:**మండలంలోని యువత ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని జిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ గండ్ర గౌతంరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం ఉదయం 9 గంటలకు రేగొండ మండల కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ హాల్ లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. రెండు పాస్ ఫోటోలు,రెండు రకాల గుర్తింపు కార్డులు తీసుకొని రావాలని అభ్యర్థులకు సూచించారు.మూడు నెలల వరకు డ్రైవింగ్ శిక్షణ తరగతులు ఉంటాయని కానీ గురువారం ఉదయం 9 నుండి 12 గంటల వరకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు మాత్రమే శిక్షణ తరగతులు ఉంటాయని అన్నారు.

# ప్రతిభకు వైకల్యం అడ్డంకి కాకూడదు



## ములుగు కలెక్టర్ కృష్ణ ఆదిత్య
## దివ్యంగుల క్రీడలను ప్రారంభం

**ములుగు సూర్య ప్రతినిధి, నవంబర్ 23 (మేజర్ న్యూస్) :** ప్రతిభకు వైకల్యం అద్దం కాదని, దివ్యాంగులు ఆటలలో ప్రతిభను కనబర్చాలని జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా సంక్షేమ మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వికలాంగులకు వివిధ క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య ముఖ్యఅతిథిగా హాజరై లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వికలాంగులకు నిర్వహిస్తున్న క్రీడలలో ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. జూనియర్, సీనియర్ స్థాయిలో వివిధ పోటీలను నిర్వర్తించడం జరుగుతుందని, ఈ పోటీలలో పాల్గొని విజయం సాధించాలని అన్నారు. 10 నుండి 54 సంవత్సారాల వయసు కలిగిన వికలాంగుల క్రీడా పోటీలలో పాల్గొన వచ్చుని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా కరోనా కారణంగా పోటీలను నిర్వహించు కోలేక పోయామని తెలిపారు. ఈ క్రీడలలో ఎక్కువ మంది పాల్గొని విజయవంతం చేయాలని, వైద్య శాఖ ద్వారా మెడికల్ సహకారం అందించడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, జిల్లా యంత్రాంగం సహకారం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం తరఫున ఏ అవకాశాలు ఉన్న సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా దళిత బంధు పథకంలో మండలానికి ఒక్కరు చొప్పున దళిత దివ్యాంగులకు లబ్ధి చేకూరుస్తామని హామీ ఇచ్చారు. మండలానికి ఒకరు చొప్పున 9 మండలాల గాను తొమ్మిది మందిని దివ్యాంగులను దళిత బంధు పథకంలో ఎంపిక చేయాలని డిడబ్ల్యుఓ ను ఆదేశించారు. ఆటల పోటీల్లో గెలుపోటములు సహజమని దివ్యాంగుల ఆటల పోటీలు విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఈపీ ప్రేమలత, జిల్లా యువజన క్రీడల అధికారి పి వెంకటరమణ చారి, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మంచోజు చంద్రమౌళి, ప్యారా స్పోర్ట్స్ కార్యదర్శి భరత్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఉపాధ్యక్షులు పొన్నం సంతోష్, మహిళా దివ్యాంగులు కోమల, విఘ్నేశ్వరి పీఈటీలు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కల్వల జిల్లా పరిషత్ హైస్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవం



**కేసముద్రం, నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):** కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎండి నాసర్, మండల విద్యాధికారిగా కె.స్వప్నప్రియ, ప్రధానోపాధ్యాయురాలుగా ఏ. తేజస్విని వ్యవహరించగా, సుమారు 30 మంది బాలబాలికలు ఉపాధ్యాయ, ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠములు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మెట వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య, రోజా రాణి, కే.సమ్మిరెడ్డి, ఏకాంబరం, శ్రీనివాస్, రత్నమాల, దేవరకొండ వెంకటేశ్వర్లు, బాల షో రెడ్డి, రాజేంద్ర చారి, బలరాం, బి. జ్యోతి ,సునీల్ కుమార్, రాధాదేవి తోపాటు పలువురు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బోన్ క్యాన్సర్ బాధితుడు మల్లయ్యకు గౌడ కులస్థులు అండ..

**కేసముద్రం, నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):** కేసముద్రం మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన గుజ మల్లయ్య అనే గీత కార్మికుడు బోన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా గోపా మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో రూ.30 వేలు, క్వింట బియ్యం బుధవారం గోపా కేసముద్రం మండల కమిటీ,జిల్లా కమిటీ సమక్షంలో అందజేశారు. గతంలో ఇదే గ్రామానికి చెందిన గౌడ యువకులు బాధితునికి కొంత ఆర్థిక సహాయం చేసి ఇంకా వారికి ఆర్థిక సహాయం అవసరం అనే విషయాన్ని కేసముద్రం మండల గోపా కమిటీకి తెలియజేయగా గోపా మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ప్రత్యేక చొరవ చూపించి జిల్లాలోని గౌడ కులస్తులు, స్నేహితుల సహకారంతో రూ.30 వేలు జమ చేసి మల్లయ్య కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. బాధితుడు మల్లయ్య కు ఆర్థిక సహాయం చేయుటకు సహకరించిన గౌడ బాంధవ్యులు,దాతలు,వివిధ రంగాలలో పనిచేస్తున్న అధికారులు ,ప్రజాప్రతినిధులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ సందర్భంగా గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్ ,జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. సాధారణంగా వేదికలపై మాట్లాడడమే కాదు క్షేత్రస్థాయిలోకి వెళ్లి మన గౌడ జాతికి అండగా నిలుంనత్తున్నందుకు గర్వంగా ఉందన్నారు.



ప్రతి ఒక్కరు తనకున్న దానిలో గౌడ కులం లో ఉన్న పేదవారికి సహాయం చేసేలా ముందుకు రావాలని కోరారు. బాధితుడు మల్లయ్య మాట్లాడుతూ సహాయం చేయడానికి కేసముద్రం మండలం నుండి మహబూబాబాద్ నుండి వచ్చిన గౌడ బాంధవ్యులకు, గ్రామ యువతకు కృతజ్ఞతలు తెలియజేసి కన్నీటి పర్యంతమయ్యారు. దీంతోపాటుఅదే గ్రామానికి చెందిన బోయిన శాంతమ్మ మరణించగా ఆమె పార్థీవ దేహానికి గోపా నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా సలహాదారులు సమ్మెట వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గొర్రె వెంకన్న,గోపా కేసముద్రం మండల అధ్యక్షులు కూటికంటి మధు గౌడ్,పాల్గొన్నారు.

# పేపర్ ప్లేట్స్ తయారీ కేంద్రం పై ఆకస్మిక దాడులు

## నిబంధన ఉల్లంఘనకు రూ.20 వేల జరిమానా....



**వరంగల్ ప్రతినిది నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య)**బల్దియా పరిధి 14 వ డివిజన్ ఎనుమాముల ప్రాంతం లో పేపర్ తయారీ కేంద్రం పై బల్దియా అధికారులు, టాస్కోర్స్ బృందం బుధవారం సంయుక్తం గా ఆకస్మికంగా దాడులు నిర్వహించి నిబంధనకు విరుద్ధం గా పేపర్ ప్లేట్స్ తయారీ లో నిషిద్ధ ప్లాస్టిక్ (సింగిల్ యుజ్) ను వినియోగిస్తున్నదుకు గాను యూనిట్ యజమాని రాజు కు రూ.20 వేల పెనాల్టీ విధించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య,శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి,టాస్క్ ఫోర్స్ ఎస్. ఐ. నిసర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారి హత్య అమానవీయం..



**ములుగు సూర్య ప్రతినిధి నవంబర్ 23 (మేజర్ న్యూస్) :** ఖమ్మం జిల్లాలో ఫారెస్ట్ అధికారి హత్య గర్హనీయమని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, గౌరవ అధ్యక్షులు మడుగూరి నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఫారెస్ట్ అధికారి హత్యను నిరసిస్తూ బుధవారం తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ (%ఱజూూ%) ములుగు జిల్లా కేంద్రంలో భోజన విరామ సమయం లో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. తదనంతరం జిల్లా ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి వెళ్లి హత్యకు గురి అయిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు చిత్ర పటానికి నివాళులు అర్పించి అటవీ శాఖ అధికారులకి సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, గౌరవ అధ్యక్షులు మడుగూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒక ఫారెస్ట్ అధికారి హత్యని పార్టీలకు, సంఘాలకు అతీతంగా ఖండించాలని, జెండాలు అజెండాలు పక్కనపెట్టి ముక్తకంఠంతో ఖండించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరం రవికాంత్, ములుగు పట్టణ అధ్యక్షులు కలాలి మొగిలి, జిల్లా ఉపాధ్యక్షులు బోడ కుమార్ స్వామి, సుధాకర్, వసంతరావు, రమేష్, అనిల్, రాజేష్, పోశయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## దూర విద్యా విధానంలో ఓపెన్ టెన్త్,
# ఇంటర్ లో చేరుటకు చివరి అవకాశం...
## ఈ నెల 30 తో ప్రవేశాల ముగింపు..

**కేసముద్రం, నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):** తెలంగాణ ఓపెన్ స్కూల్ దూర విద్య విధానం లో చదువు మానివేసిన వారు, గృహిణులు వివిధ వృత్తుల వారు వారి విద్యార్హతలు పెంపొందించుకోవడానికి అడ్మిషన్ పొందుటకు అపరాధ రుసుము తో నవంబర్ 30వ, తేదీ వరకు గడువు ఉందని ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ ప్రదానోపాధ్యాయులు కొత్త జగన్మోహన్ రెడ్డి ,అసిస్టెంట్ కో ఆర్డినేటర్ బండారు నరేందర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పది లోపు చదువు మానేసినవారు, చదువు మీద ఆసక్తి కలవారు మహిళలు వివిధ రకాలైనటువంటి వృత్తులలో ఉన్నవారు చదువుకోలేని అవకాశం లేనివారికి ఒకే సంవత్సరం లో 10 వ తరగతిని,10 పదవ తరగతి పాసైనవారు ఇంటర్ విద్య ను తెలంగాణ ఓపెన్ స్కూల్ దూర విద్య విధానం లో పూర్తి చేయవచ్చునని తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా నిర్వహించబడుతున్న ఇది ప్రభుత్వం ద్వారా నిర్వహించబడుతుందని, డ్రైవింగ్ లైసెన్సులు తీసుకోవడానికి, చదువులను కొనసాగించడానికి, వివిధ రకాలైనటువంటి ఉద్యోగాలకి తెలంగాణ ఓపెన్ స్కూల్ ఒక వరం లాంటిదని, ఇట్టి అవకాశాన్ని మధ్యలో చదువు మానేసిన వారు అందరు వినియోగించుకోవాలని వారు పేర్కొన్నారు. అడ్మిషన్ వివరాలకు కేసముద్రం విలేజ్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో అసిస్టెంట్ కో ఆర్డినేటర్ బండారు నరేందర్ సెల్ నెంబర్ 9491618074 ను సంప్రదించాలని కో ఆర్డినేటర్ కొత్త జగన్మోహన్ రెడ్డి తెలిపారు.